

రెయిన్‌బో విజయ దుందుభి

నవతెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదోవ తరగతి ఫలితాలలో జిల్లా కేంద్రంలోని రెయిన్‌బో హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి విజయదుందుభి మోహించారని ప్రిన్సిపాల్ మమత తెలిపారు. బుధవారం విద్యార్థులను పాఠశాలలు కరస్పాండెంట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 10 జీపీఏ 3, 9.8 జీపీఏ 7, 9.7 జి పి 3 , 9. 5 జిపిఏ 4, 9.2 జిపిఏ 4, 9.0 1, చొప్పున ఫలితాలు సాధించారని తెలిపారు. 74 శాతం మంది విద్యార్థులు 8. జీపీఏ పాయింట్లకు పైగా ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
గురువారం 11 మే 2023

పదిలో..బాలికలదే హవా

- పరీక్షలలో కనిపిస్తున్న వెనకబాటుతనం
- తెలంగాణలోనే 12 స్థానంలో నాగర్‌కర్నూల్
- పాఠశాలలో మార్పులు రాకపోతే ఉత్తీర్ణత మరింత పడిపోయే అవకాశం
- విద్యార్థులు మనోదైర్యం కోల్పోవద్దు : మహబూబ్‌నగర్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్



మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాలు,నిన్న జరిగిన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో బాలికలదే హవా కొనసాగింది. ఉత్తీర్ణతను పరిశీలిస్తే... బాలికల కంటే బాలురు చదువులో మరింత పట్టుదలతో చదవాల్సి ఉంది. ముఖ్యంగా బోధన పద్ధతులు, పాఠశాలలో సౌకర్యాలు, పాఠ్యపుస్తకాల సరఫరాతో పాటు మౌళిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైయ్యారు. దీంతో ఇంటర్‌తో పాటు పదిలోనూ... ఉత్తీర్ణత శాతం తగ్గింది. నాగర్‌కర్నూల్‌లో అనూహ్యంగా రాష్టంలోనే ఉత్తీర్ణతలో 12 వ స్థానానికి చేరుకోవడం విశేషం.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఇంటర్‌తో పాటు పదిలోనూ... ఉత్తీర్ణత శాతం తగ్గింది. నాగర్‌కర్నూల్ 90.87,గద్వాల 75.07, వనపర్తి 81.93, మహబూబ్‌నగర్ 71.25, గద్వాలలో 80.57 ,నారాయణపేట జిల్లాలో 72.07 శాతం ఉత్తీర్ణత సాధించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఈసారి పదిలో మెరుగైన ఫలితాలు సాధించింది.దీంతో రాష్ట్రంలోనే 12వ స్థానంలో నిలిచింది. మొత్తం 90.87 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాదించారు. నాగర్‌కర్నూల్ 10,545 మంది పరీక్షలు రాయగా 9582 మంది ఉత్తీర్ణత సాధించారు. వనపర్తి జిల్లాలో మొత్తం 7029 మంది పరీక్షు రాయగా 5758 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 81.95 శాతం ఉత్తీర్ణత సాధించగా బాలికలు 84.95, బాలుర 78.86 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం ఉత్తీర్ణత శాతం నమోదయ్యింది. ముఖ్యంగా మొత్తం 12503 పరీక్షలు రాయగా 8909 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాదించారు. బాలికలు 6175 మంది బాలురు 6328 మంది పరీక్షలు రాశారు. అందులో బాలురు 4252 మంది బాలికలు 4657 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక గద్వాలలో జిల్లాలో సైతం 80.57 శాతం ఉత్తీర్ణత సాధించారు.

మేలుకోకపోతే... కష్టమే.

గతేడాదికంటే ఈసారి ఉత్తీర్ణత 2 శాతం పడిపోయింది. ఉత్తీర్ణత పడిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి.కుటుంబ ఆర్థిక పరిస్థితులు సైతం తొడవొతున్నాయి. ముఖ్యంగా బాలికల ఉత్తీర్ణత బాలుర ఉత్తీర్ణత భారీగా తగ్గింది. ఈదిశగా బాలుర ఉత్తీర్ణత శాతం పడిపోకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. పాఠశాలలైనా.. కళాశాలల్లో మౌళిక వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సింది. విద్యారంగానికి బడ్జెట్‌లో నిధులు పెంచాల్సిన అవసరం ఉందని పలువురు తెలిపారు.

జిల్లా పేరు	-	ఉత్తీర్ణత శాతం
మహబూబ్‌నగర్	-	71.25
నాగర్‌కర్నూల్	-	90.87
గద్వాల	-	75.07
వనపర్తి	-	81.93
నారాయణపేట	-	72.07

విద్యార్థులు మనోదైర్యం కోల్పోవద్దు

విద్యార్థులు పదిలో ఫేయిల్ అయినామనే బెంగతో అఘాయిత్యాలకు పాల్పడరాదు. ఏడాది నష్టపోతున్నా మన్న కారణంతో 100 ఏళ్ల జీవితాన్ని పాడు చేసుకోవద్దు. తర్వాత కష్టపడి చదివి మీరు ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చు.

భరత్,మహబూబ్‌నగర్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు

విద్యార్థుల కృషి అభినందనీయం

విజయం సాధించిన విద్యార్థులకు అభినందన. ముఖ్యంగా మానసిక వేదనకు గురై పొరబాటు నిర్ణయాలు తీసుకొద్దు. పరీక్షల్లో తప్పిన వారు మరింత ఉత్సాహంతో పరీక్షలు రాసి విజయవంతం కావాలి.

గోవిందరాజులు, డీఈఓ,నాగర్‌కర్నూల్,వనపర్తి

లుంబిని హై స్కూల్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి పాఠశాల డైరెక్టర్ కె లక్ష్మణ్ గౌడ్ అన్నారు. లుంబిని హై స్కూల్ విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. అత్యధిక విద్యార్థులు 9.8,9.7 పాయింట్లు సాధించిన విద్యార్థులు జాహ్నవి, సాయి ప్రణీత్ , శ్రావణి లను లుంబిని హై స్కూల్ కరస్పాండెంట్ జి.సంయుక్త రాయ్, డైరెక్టర్ కే.లక్ష్మణ్ గౌడ్ , ప్రిన్సిపాల్ శ్వేతా సింగ్,సారా మరియం మరియు అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించి ,శుభాకాంక్షలు తెలిపారు.

పదవ తరగతి ఫలితాలలో న్యూ రిషి ప్రభంజనం



నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో జిల్లా కేంద్రంలోని న్యూ రిషి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారని పాఠశాల చైర్మన్ చంద్రకళ వెంకటయ్య అన్నారు. బుధవారం ఆవిద్యార్థులను పాఠశాలల్లో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యూ రిసీ విద్యార్థులు ఎలాంటి పరీక్షల్లోనైనా ఫలితాలను సాధించడంలో ముందుంటారని తెలిపారు. ఈ ఏడాది 10/10 పాయింట్లు సాధించిన విద్యార్థులు , 7 మంది 9.8 సాధించిన విద్యార్థులు ,11 మంది 9.7 పాయింట్లు సాధించిన విద్యార్థులు 71, 9.లకు పైగా 100 మంది విద్యార్థులు ఉత్తీర్ణతలు అయ్యారని తెలిపారు. ఇదే వరబడిని భవిష్యత్తులో కూడా మా పాఠశాల యజమాన్యం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పూజిత మోహన్‌రెడ్డి, శిరీష ప్రవీణ్ పాల్గొన్నారు.

కవేరమ్మపేట లో బొడ్రాయి ప్రతిష్ఠ ప్రారంభం

నవ తెలంగాణ -జడ్చర్ల

పట్టణంలోని కవేరమ్మపేట గ్రామంలో కొత్తగా ప్రతిష్టిస్తున్న బొడ్రాయి పూజ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం నుంచి గ్రామంలో బొడ్రాయి ఉత్సవాలు ప్రారంభం కావడంతో పట్టణం అంత చుట్టాలు,ఆడపడుచులతో కళకళలాడుతోంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామస్థులతో కలిసి మాట్లాడుతూ నేటి నుండి 12 వరకు నిర్వహిస్తున్న బొడ్రాయి కార్యక్రమాల వివరాలు తెలుసుకున్నారు.ప్రజలు సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్పర్సన్ శ్రీమతి దోరేపల్లి లక్ష్మీ రవీందర్, వైస్ చైర్పర్సన్ పాలాది సారిక రాంమోహన్ , జడ్పి వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మున్సిపాల్ స్థానిక కౌన్సిలర్స్ బుక్క మహేష్, పాహిమినాజ్ బాబా, చైతన్య చౌహాన్ , డైరెక్టర్ పోల వినోద్,మున్సిపాల్ కౌన్సిలర్స్, పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- మహబూబ్ నగర్



విధి నిర్వహణలో ఉంటూ మరణించిన కానిస్టేబుల్ సురేందర్ కుటుంబానికి జిల్లా ఎస్పీ ఆర్థిక సహాయం అందించారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో బూతుపూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ మరణించిన కె సురేందర్ సతీమణి కె. సారికకి తెలంగాణ పోలీస్ భద్రత నుండి రూ. .7,95,380/- చెక్ అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ మహేష్, ఏఓ రుక్మిణి ,బాయ్ ,పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటయ్య పాల్గొన్నారు

ముస్లింలకు చాదర్ అందజేత

నవ తెలంగాణ మహబూబ్ నగర్



ప్రపంచ ప్రసిద్ధి రాజస్తాన్ లోని అజ్మీర్ షరీఫ్ దర్గాకు జిల్లా కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, న్యాయవాది విక్రందేవ్ చాదర్ (గిలాఫ్) పంపించారు. బుధవారం అజ్మీర్ షరీఫ్ దర్గాకు వెళుతున్న జిల్లా కేంద్రానికి చెందిన పలువురు ముస్లింలకు చాదర్ అందజేశారు. ఈ సందర్భంగా విక్రందేవ్ మాట్లాడుతూ దర్గాలో దేశం, రాష్ట్రం, జిల్లా అభివృద్ధి కోసం దువా చేయాలని కోరారు. అజ్మీర్ షరీఫ్ కు వెళుతున్న ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అజ్మీర్ షరీఫ్ దర్గాకు జహంగీర్ బాబా, జవాద్ అలీ, సయ్యద్ అలీం పాష, మహ్మద్ సమీ, మహ్మద్ సద్దాం. మాసుం, సయ్యద్ అహ్మద్, సమీతోపాటు 25 మంది వెళ్లారు.

మక్బూల్ పాషాకు ఘన సన్మానం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్‌నగర్ ఏప్రిల్ 10వ తేదీ అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉమ్రా యాత్రకు వెళున్న సీనియర్ రిపోర్టర్ మక్బూల్ పాషా కు సన్మాన కార్యక్రమం చేశారు. అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా పూలమాల మరియు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జహంగీర్ బాబా మాట్లాడుతూ దేశం,తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థన చేయాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ మహమ్మద్ యాకూబ్ షేక్ మెహమూద్, వసీం బేగ్ ,టీ9 న్యూస్ ఛానల్ టౌన్ రిపోర్టర్ జమీల్ అహ్మద్ టౌన్ ,రిపోర్టర్ దక్కన్, పాల్గొన్నారు.

ఐక్యమత్యమే బలం అంటున్న కార్యదర్శులు

నవ తెలంగాణ మహబూబ్ నగర్



జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని ఒకే ఒక్క డిమాండ్తో కొనసాగుతున్న సమ్మె 13వ రోజుకు చేరింది. బుధవారం టీటీడీ కళ్యాణ మండపం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బతుకమ్మతో ఆడుతూ పాడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శివప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మా నాలుగు సంవత్సరాల ప్రొఫెషనల్ ప్రేరణ లోకి తీసుకోమని క్రమబద్ధీకరించమంటే ఇబ్బందులకు గురి చేస్తుందని వారు అన్నారు. ప్రభుత్వం భయపెడుతున్న మేమందరం ఐక్యం మద్యంతో మా బలాన్ని ప్రదర్శిస్తూ సమ్మెను కొనసాగిస్తున్నామన్నారు. మేము ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోవడం లేదని ఈ ప్రభుత్వం సృష్టించిన ఈ ఉద్యోగాలను ఈ ప్రభుత్వమే క్రమబద్ధీకరించాలని కోరుతున్నామన్నారు. ప్రభుత్వం జీవో ఇచ్చేంతవరకు సమ్మె కొనసాగిస్తున్న అని తెలిపారు.

మహబూబ్ నగర్ : తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెను విచ్ఛిన్నం చేసే కుట్రలో కెసిఆర్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం తగదని సిపిఐ మహబూబ్ నగర్ నియోజకవర్గ కార్యదర్శి పి.సురేష్ ఆరోపించారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని 13వ రోజు జరుగుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె శిబిరాన్ని సిపిఐ నేతలు సందర్శించి వారి పోరాటానికి సంపూర్ణ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో జేపీఎస్ నాయకులు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసులో వ్యక్తి రిమాండ్.

నవతెలంగాణ -బాలానగర్

మహబూబ్నగర్లా జిల్లా బాలానగర్ మండల పరిధిలోని చిన్నంగుల గడ్డ తండా ఎక్కువైపల్లి గ్రామానికి చెందిన కొత్త కాపు వెంకట్ రెడ్డి. వెంకట్ రెడ్డిని బుధవారం అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు ఎస్సై జయప్రసాద్ తెలిపారు

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ -బాలానగర్

రాజాపూర్ మండల పరిధిలోని రంగారెడ్డి గూడా గ్రామంలో బుధవారం ఉమ్మడి బాలానగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నేనావత్ రజిని జగన్ నాయక్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో మన రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో రాజాపూర్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలుపీ సుశీల రమేష్ నాయక్,రాజాపూర్ మండల జడ్పీటీసీ మోహన్ నాయక్,రాజాపూర్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నర్సిములు, ఏపీ డి శారదా,వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి డైరెక్టర్ మోహన్ రెడ్డి,బాలానగర్ మండల పార్టీ సీనియర్ నాయకులు నేనావత్ జగన్ నాయక్, వ్యవసాయ శాఖ అధికారి నరేందర్, ఏ ఈ ఓ అనురాధ,పంచాయితీ సెక్రటరీ లక్ష్మి నారాయణ గౌడ్, శ్రీకృష్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలోని జిల్లా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం మండలంలోని రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎప్పటికప్పుడు కాంట చేసి గోడౌన్ కు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, జడ్పిటిసి మోహన్ నాయక్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నర్సింలు, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ యువనేత అభిమన్యు రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ అల్తాఫ్, మోహన్ రెడ్డి, యువత అధ్యక్షులు వెంకటేష్, ఉప సర్పంచ్ అల్లే శ్రీను, ఎంపీడీవో లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు

ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సాయం



నవ తెలంగాణ -రాజాపూర్

రాజాపూర్ మండలంలోని ఈద్గాన్ పల్లి గ్రామపంచాయతీకి చెందిన జవాజీ మల్లయ్య యాదవ్ కూతురు గాయత్రి వివాహానికి పార్టీయువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి 10,000/-రూపాయల ఆర్థిక సాయన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్, అలివేల బీసీ సెల్ మండల అధ్యక్షులు జనిగల శేఖర్ యాదవ్, పార్టీ గ్రామ అధ్యక్షులు కాగుల రాములు యాదవ్, నరేందర్ రెడ్డి గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, అభిమన్యు యువ సేన మండల ఉపాధ్యక్షులు రాఘవేందర్,గ్రామ యువ నాయకులు ధరమోని మల్లేష్,జవాజీ గణేష్,కుర్మయ్య,పవన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో 1

ఉపాధి పనులను వేగవంతం చేయండి: జెడ్పి సీఈవో

నవతెలంగాణ- బాలానగర్



మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల అభివృద్ధి కార్యాలయాన్ని బుధవారం జిల్లా పరిషత్ సీఈవో మొగులప్ప పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల ధరలను పెంచాలని వారికి 2 72 రూపాయలు ఇస్తున్నామని కూలీల సంఖ్య పెంచాలని ఆయన అధికారులను సూచించారు. ఆఫీస్ రికార్డులను ఈజీఎస్ పనులు రికార్డులను పరిశీలించారు. హరితహారం పెంపకంలో ఉన్న చెట్లను అన్ని రకాల మొక్కలను పెంచాలని ఆయన అన్నారు ఆయన వెంట జిల్లా పరిషత్ పర్యవేక్షకుడు అశోక్ కుమార్ విజయకుమార్ మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పల్లెబాటలో ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



నవతెలంగాణ-గండీడ్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అన్నారు. బుధవారం మండలపరిధిలోని రంగారెడ్డిపల్లి, కప్లాపూర్, గోవింద్ పల్లి జానంపల్లి,వెన్నచెడ్, జక్లపల్లి, జిన్నారం,జిన్నారం తండాలల్లో రెండవ రోజు పల్లెబాట కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ జెండాను ఎగరవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి సమస్యలు, భూసమస్యలు, కరెంట్ సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రంగారెడ్డి పల్లి లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వెన్నచెడ్ గ్రామంలో గ్రంథాలయాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్,ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి,జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీఈశ్వరయ్య గౌడ్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,తహసీల్దార్ జ్యోతి,ఎంపీడీవో రూపేందర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ అశోక్ గౌడ్ రామ్ రెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి,రైతుబంధుసమన్వయ సమితి మండల అధ్యక్షుడు గోపాల్,మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పెంట్యానాయక్,సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి,నగేష్,రమేష్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు,వివిధ గ్రామ సర్పంచులు,ఎంపీటీసీలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి'



నవతెలంగాణ- మిడ్జిల్

ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల కోసం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ చర్లకోళ్ల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో ఎంపీపీ సుదర్శన్ జెడ్పిటిసి శశిరేఖ బాలుతో కలిసి 99 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రుల్లో భరోస నింపుతాయని అన్నారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ. లక్షా 116 అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కుల,మత, వర్గ, పార్టీ, ప్రాంతీయ భేదాలు లేకుండా నిరుపేదలకు పథకం వర్తింప చేస్తున్నట్లు గుర్తు చేశారు. అనంతరం నూతనంగా ఎంపికైన ఎంపీపీ సుదర్శన్‌తో కలిసి నూతన ఛాంబర్ ను ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ సుదర్శను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి కుర్చీలో కూర్చోబెట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజీవ్ రెడ్డి, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, వైస్ ఎంపీపీ తిరుపతమ్మ, సర్పంచులు రాధిక వెంకట్రెడ్డి నారాయణరెడ్డి , మధురెడ్డి, ఉప తహసీల్దార్ గీతారెడ్డి, ఆర్ఐ రామాంజనేయులు, పట్వాం బంగారు, నవీనాచారి, జగన్ గౌడ్, వెంకటయ్య, వివిధ గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో చేపల పెంపకం కీలకం

- మెలుకువలు పాటించాలి
- లక్ష్మప్ప మత్స్యసహాయ సంచాలకులు నాగర్‌కర్నూల్





జిల్లాలో చేపల పెంపకం చెరువులు, కుంటలో చేస్తున్నారు. చెపల పెంపకానికి వేసవి కాలం చాలా కీలకం.వేసవిలో ఉష్ణోగ్రతలు పెరగడం నీళ్ల తగ్గడం చేపలకు ప్రాణ వాయువు లేకపోవడం వంటి సమస్యలు వస్తాయి. దీంతో చేపలు తీవ్ర్ ఒత్తిడికి గురౌతాయి. కొన్ని సందర్భాలలో చేపలు పెద్ద మొత్తంలో చేపలు చనిపోతుంటాయని మత్స్య సహాయ సంచాలకులు లక్ష్మప్ప నవతెలంగాణతో ముఖముఖీ.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవతెలంగాణ : చేపలు రోగాలను మనం ఎలా గమనించాలి ?

ఎడి : చేపల చెరువులో ప్రతి రోజు నీటి లభ్యత గురించి తెలుసుకుంటూ ఉండాలి. వాటి పెరుగుదల, రంగు, తోక, రెక్క స్వభావం, మొప్పరంగు వంటి లక్షణాలను ప్రతి రోజు గమనిస్తూ ఉండాలి. ఏమైనా తేడా ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు చూయించాలన్నారు. సత్వర చర్యల వల్ల కొంత నష్టాన్ని తగ్గించవచ్చు.

నవ : చెపలకు ముప్పు వాటిల్లిందని ఎలా గమనించాలి ?

ఎడి : ఉదయమే చెరువులో చేపలు నోరు తెరుచుకొని తిరుగుతుంటే ప్రాణ వాయువు కొరత ఉందని గమణించాలి. ఆసమయంలో అవకాశం ఉంటే చెరువులకు నీళ్ల మళ్లించడం పెద్ద చేపలను పట్టడం వంటి చర్యలు చేపట్టాలన్నారు. దీని వల్ల చేపల వత్తడి తగ్గి ప్రాణ వాయువు లభిస్తోందన్నారు. సైజు రాలేదని మార్కెట్‌లో డిమాండ్ లేదు. ఇలా కారణాలు చెప్పి చేపలను పట్టడం వాయిదా వేస్తే.. అధికంగా నష్టం వాటిల్లుతోం దన్నారు.

నవ: నాణ్యత పెంచడానికి ఎటువంటి జాగ్రతలు తీసుకోవాలి ?

ఎడి : చెరువులో నీటి నాణ్యత తగ్గినప్పుడు సున్నాన్ని ఒక హెక్టారుకు 100 నుండి 250 కేజీల వరకు చెరువులో చల్లాలి. దీంతో నీటిలో సాంద్రత పెరగడమే గాక ప్రాణ వాయువు పెరుగుతోంది.

నవ : ఇంకా ఎటువంటి జాగ్రతలు తీసుకోవాలి

ఎడి : చెరువులోని కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తగ్గిసూ ఉండాలి. మొక్కలు రాత్రి సమయంలో కార్బండై ఆక్సైడ్ విడవటం వల్ల చేపలు చనిపోతాయి. అటువంటి సమయంలో ఎవరైనా చెరువులో విషం కలిపారనే విమర్శలు చేస్తారు. ముఖ్యంగా విష ప్రయోగం నిజమైతే.. కప్పలు పాములు, ఇతర నీటి జీవులు చనిపోవాలి. అనేక రుజువులు నిర్ధారణ జరిగితే... ఒక నిర్ణయానికి రావాలి.

నవ : వ్యాధులు వస్తే... మనం ఎటువంటి జాగ్రతలు తీసుకోవాలి ?

ఎడి : వాధులు వచ్చి చేపలు చనిపోతే వెంటనే చేపలను చెరువు నుండి వేరు చేయాలి. లేదా కాల్చి వేయాలి. లేక గోతి తీసి అందులో పూడ్చాలి. వెంటనే సున్నంను మరోసారి చల్లాలి. ఇంకా అదుపులోకి రాకుంటే నీటి నాణ్యతను పెంచే చర్యలు చేపట్టాలి. బికెసి ను ఒక హెక్టారుకు 100 నుండి 250 మోతాదులో నీటిలో కలిపి చల్లాలి. ఈ చర్యల వల్ల నీటి నాణ్యత పెరగడమే గాక చేపల మీద ఉన్న క్రిములు చనిపోతాయి. ప్రాణ వాయువు పెంచుకోవడానికి చెరువలో నీటిని మోటార్ల ద్వారా రీసైక్లింగ్ చేసుకున్న ఎడల విషవాయువులు తగ్గిపోతాయి. ఇటువంటి జాగ్రత్తలు తీసుకోవడం వల్ల చేపల పెంపకం ద్వారా మత్స్యకారులు నష్టనివారణ చేయవచ్చును.

హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ నిరుద్యోగ యువతకు జీవనజ్యోతి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎంఆర్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ నిరుద్యోగ యువతకు జీవనజ్యోతి గా నిలుస్తుందని జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నీళ్ల నిధులు నియామకాల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులను ఘోరంగా మోసం చేసిందని వారు ఆరోపించారు. వారికి అండగా నిలబడేందుకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాంగానే హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ 100% అమలు చేస్తామని తెలిపారు. మొదటి ఏడాదిలోని రెండు లక్షల ఉద్యోగాలు ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ వెల్లడిస్తామన్నారు. తెలంగాణ పోరాటంలో అమరుల కుటుంబాలకు 25 వేల పెన్షన్ ఒకరికి ఉద్యోగం కల్పిస్తామన్నారు. నిరుద్యోగ మహిళా యువతకు ఎలక్ట్రానిక్ స్కూటర్లు అందిస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100% అధికారులకు వస్తుందని యువతను ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి వినోద్ కుమార్ మైనార్టీ సెల్ విభాగం అధ్యక్షులు జహీర్ అక్తర్ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ సాయిబాబా పాల్గొన్నారు.

క్రీడా పోటీల నిర్వహణపై సమీక్ష



వీపనగండ్ల : కలెక్టర్ ఆదేశానుసారం మండల కేంద్రంలో మండల స్థాయి క్రీడ పోటీల నిర్వహణపై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ కమలేశ్వరరావు మాట్లాడుతూ 15 ,16,17 తేదీలలో మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అథ్లెటిక్, 100 , 400 మీటర్లు, కబడ్డీ. ఖోఖో , వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి విద్యార్థులు క్రీడల్లో పాల్గొనే విధంగా చూడాలని అన్నారు. కార్యక్రమంలో తాహసీల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో కతలప్ప, సర్పంచ్ నరసింహారెడ్డి ఎంపీటీసీ ,భాస్కర్ రెడ్డి , రైతు బంధు మండల అధ్యక్షులు ఎత్తం, కృష్ణయ్య యాదవ్, పీఈటీ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన యాజమాన్యం



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ కాలేజ్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల యాజమాన్యం బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏ శ్రీధర్ , మధుసూదన్ గుప్తా, డైరెక్టర్ డాక్టర్ పీ. జగదీశ్వర్ , డాక్టర్ జీ. వరప్రసాద రావు, బీ నాగేశ్వర్‌రెడ్డి ,డాక్టర్ ఎల్ సత్యనారాయణ రెడ్డి విద్యార్థులను శాలువాలతో సన్మానించి మెమెంటోలను అందజేశారు.

అనూస్ అకాడమీ హైస్కూల్.. జిల్లా కేంద్రంలోని అనూస్ అకాడమీ హై స్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో ఘన విజయం సాధించారు. 10/10 జీపీఏ సాధించిన నలుగురు విద్యార్థులు, కే అక్షిత, సహిస్తా తహినీ యత్, ప్రణతి, వై, సిరిలు మంచి ఫలితాలు సాధించారు 9.8 సాధించిన విద్యార్థులు 5 మంది విద్యార్థులు, 9.7 ఐదు మంది విద్యార్థులు, 9.5 ఆరుగురు విద్యార్థులు, 9.3 ఆరుగురు విద్యార్థులు, 9.2 ఎనిమిది మంది విద్యార్థులు, 9 జీపీఏ ఎనిమిది మంది విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను అనూస్ మేనేజింగ్ డైరెక్టర్స్ అనుజ్ఞ రెడ్డి, అరుణ రెడ్డి, స్వాతి రెడ్డి విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

మాస్టర్ మైండ్ హై స్కూల్.. వనపర్తి జిల్లా కేంద్రంలోని వెంగళరావు కాలనీలో ఉన్నటువంటి మాస్టర్ మైండ్ స్కూల్ నందు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 9.8 హేమవర్ధన్ తరుణ్ సాధించారు 9.7 లో, వి శ్రీహిత 9.3లో అక్షిత, వైష్ణవి ,శ్రీమణి ,దీపక్, ప్రణీత, మంచి ఫలితాలను సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రణాళికను కలిగి ఉండి విద్యార్థులను ప్రోత్సహించడం జరిగిందని అన్నారు.

కృష్ణవేణి హైస్కూల్.. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఇందిరాపార్క్ దగ్గర ఉన్నటువంటి కృష్ణవేణి హై స్కూల్ నందు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 10/10 జీపీఏ సాధించిన ఎన్ రేణు తేజ 958 జీపీఎస్ సాధించిన విద్యార్థిని విద్యార్థులు గాయత్రి ,సమిత్ ,శ్రావణ్, నాతిక్, 9.7 నందు ప్రీతిక 9.5 నందు సైబ సబ్రీన్ హర్షిత, ఫాతిమా లు మంచి ప్రతిభ కనబరిచారు వీరిని ప్రిన్సిపల్ ఎం మూర్తి పాఠశాల యాజమాన్యం అభినందించారు.

అభివృద్ధిలో తెలంగాణ ఆదర్శం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం



పెబ్బేరు : దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. పెబ్బేరు , శ్రీరంగాపూర్ మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉమ్మడి మండల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఉమ్మడి మండలంలోని ప్రతి గ్రామం నుంచి ప్రజా ప్రతినిధులు కార్యకర్తలనే కాకుండా రైతులు, ప్రజలతో మమేకమై గత 8 సంవత్సరాల నుంచి ఒక్కొక్క గ్రామ పంచాయితీకి ప్రభుత్వం నుంచి వివిధ పథకాల ద్వారా అందిన మొత్తం రూపాయలను ఆయా గ్రామ ప్రజలకు కులంకషంగా మంత్రి వివరించారు. దేశంలోనే ఎక్కడా లేనటువంటి రైతుబంధు, రైతు బీమా ,షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మి, పెన్షన్లు ,మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ది పొందిన వివిధ పథకాల ద్వారా ఒక్క గ్రామానికి అందిన సహాయాన్ని ఆయా గ్రామ ప్రజలకు వివరించారు. భవిష్యత్‌లో కూడా మూడోసారి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని అఖండ మెజారిటీతో ఆశీర్వదించాలని ఆత్మీయ సమ్మేళనంలో ప్రజలను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు శైలజ, గాయత్రి, జెడ్పీటీసీ పద్మ, మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కరే స్వామి, పట్టణ, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, వనం రాములు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు బీఆర్ఎస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై శిక్షణ



ఆత్మకూర్ : వైద్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఒక మనిషికి సీపీఆర్ ఎలా నిర్వహించాలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మంజుల మనిషి మాదిరి బొమ్మ ద్వారా గుండెకు సీపీఆర్ (కార్డీ మోపో ల్మోనరీ రిససిటేషన్)ఎలా నిర్వహించాలి అనేది ప్రయోగాత్మకంగా వివరించారు. మొదటగా ఎవరికైనా కార్డియాక్ అరెస్ట్ గుండెకు రక్తప్రసరణ ఆకస్మికంగా ఆగిపోవడంతో మనిషి ఆకస్మాత్తుగా కింద పడిపోవడం లాంటివి జరుగుతుంటాయన్నారు. అప్పుడు అటు వ్యక్తికి పడుకోబెట్టి నాడీ వ్యవస్థను, శ్వాస చూడాలని, రక్తప్రసరణ కోసం చేతికి రక్త పరిశ్రమ నాడీ వ్యవస్థను చూడాలి. నాడీ కొట్టుకోవడం లేనప్పుడు ,శ్వాస లేనప్పుడు ఈ సీపీఆర్ ప్రక్రియ ప్రారంభించాలని తెలిపారు. ముందుగా అటు వ్యక్తిని పడుకోబెట్టి ఛాతి మధ్య భాగంలో మన కుడి చేతికి ఎడమచేతి జోడించి నొక్కడం ప్రారంభించాలని,ఇలా దాదాపు 100 కుదుపులు నొక్కాలని ఇలా చేయడం వల్ల మనిషికి తిరిగి గుండె కొట్టుకోవడం ప్రారంభమవుతుందని తెలిపారు. లేదా శ్వాస ద్వారా కూడా మనిషి యొక్క ముక్కు మూసి నోటి ద్వారా శ్వాసను అందించడం చేయాలన్నారు. ఇలా చేసినట్లయితే తిరిగే గుండె కొట్టుకోవడం ప్రారంభమవుతుందన్నారు. ఇలా ఒక మనిషి ప్రాణాప్రాయం నుంచి రక్షించేందుకు సీపీఆర్ ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల ,డాక్టర్ పరిమళ ,డాక్టర్ శరత్ , హెల్త్ సూపర్వైజర్ సురేందర్ గౌడ్ మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, వివిధ శాఖల సంబంధించిన ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థికి సన్మానం



ఆత్మకురు : ఆత్మకూరు పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన మౌనిక వైసిపి గ్రూప్ నందు ఫస్టియర్ 440 మార్కుల గాను 432 లో సాధించి స్టేట్ ఐదో ర్యాంకు సాధించినట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ మాట్లాడుతూ .. మున్ముందు ఇలాగే మంచిగా చదివి తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు భాను, ప్రణయ్ ,నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

కమిషనర్‌కు ఘన సన్మానం



ఆత్మకూరు : మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం గతంలో రెండు సంవత్సరాల పైగా కమిషనర్‌గా విధులు నిర్వహించిన రమేష్ ఇటీవల బదిలీ అయ్యారు. బుధవారం ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ మాట్లాడుతూ .. గత రెండు సంవత్సరాలు పైగా కమిషనర్ గా బాధ్యతలు చేస్తూ అలుపెరుగని శ్రామికుడిగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే నూతనంగా కమిషనర్‌బాధ్యతలు తీసుకున్న ఏ నాగరాజును సన్మానించారు.

దళారులను నమ్మి మోసపోవద్దు : ఎంపీపీ



వీపనగండ్ల : గొర్రెల కాపర్ల లబ్ధిదారులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎంపీపీ కమలేశ్వరరావ్, మండల పశు వైద్య ఇన్చార్జి డాక్టర్ శ్యామ్ అన్నారు . బుధవారం మండల కేంద్రంలోని మండలంలోని గోవర్ధనగిరిలో పంచాయతీ కార్యాలయంలో రెండో విడత గొర్రెల పంపిణీ లబ్ధిదారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 58 మంది లబ్ధిదారులు ఉన్నారని, గతంలో మొదటి విడతలో యూనిట్ కాస్ట్ లక్ష 25 వేలు గాను లబ్ధిదారులు 31,250 కలెక్టర్ పేరు మీద డీడీలు తీసేవారని, ఇప్పుడు రెండో విడతలో ధరలు పెరిగిన యూనిట్ కాస్ట్ లక్ష 75000 గాను లబ్ధిదారులు 43, 750 లబ్ధిదారులు అకౌంట్ నుం చి కలెక్టర్ అకౌంట్ కు బదిలీ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. లబ్ధిదారులు దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్స్, కుల ధ్రువీకరణ పత్రం అందజే యా లన్నారు. వీటిని తాము ఆన్లైన్లో నమోదు చేసి ఒక ఐడీ నెంబర్ లబ్ధిదారులకు ఇవ్వడం జరుగు తుందన్నారు. ఐడీ నెంబర్ తో బ్యాంకుకి వెళ్లి లబ్ధిదారుల ఖాతా నుంచి నేరుగా కలెక్టర్ ఖాతాకి డబ్బులు జమ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి గొర్రెల కొనుగోలు చేసి జూన్ నెలలో పంపిణీ చేయనున్నట్లు వివరించారు. కొంతమంది దళారులు పంపిణీ కోసం డీడీలు కట్టి ఇప్పిస్తామని మోసం చేస్తారని దళారులను నమ్మవద్దని అన్నారు. అమౌంట్ కట్టిన తర్వాత ఎన్నికల కోడ్ వస్తే ఎట్లా అని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.. నమ్మకం ఉన్నవారు డబ్బులు చెల్లించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో రైతు బంధు మండల అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య యాదవ్ , తూముకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్‌గౌడ్ వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి , బీఆర్ ఎస్ మండల నాయకులు మల్లయ్య , మాజీ సర్పంచ్ బాబు నాయుడు , పశు వైద్య సిబ్బంది సత్యం పాల్గొన్నారు.

పదో తరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

ఆత్మకూరు : పట్టణంలోని వివిధ పాఠశాలలో పదో తరగతి ఫలితాలలో విద్యార్థులు ప్రతిభ చాటారు. శ్రీవాణి హైస్కూల్‌లో 61 మంది గాను 61 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పాఠశాల టాపర్గా బూసిని 9.8తో ప్రథమ స్థానం నిలిచిందని 9 పాయింట్స్ 13 మంది ఇలా మొత్తం పాఠశాల 100శాతం ఉత్తీర్ణులైనట్లు పాఠశాల యాజమాన్యం పేర్కొన్నది. అదేవిధంగా అక్షర హైస్కూల్ నందు 50 మంది విద్యార్థులు గాను అందరు 100శాతం ఉత్తీర్ణత సాధించారు, వారిలో 9.8 ఇద్దరు విద్యార్థులు ప్రతిభ చాటారు. అమరచింత పట్టణంలోని విజేత హై స్కూల్ నందు 23 మంది విద్యార్థులకు గాను 23 మంది ఉత్తీర్ణత సాధించారు. వారిలో అస్మిత తండ్రి తోకలి సూరి, 10/10 మార్కులు సాధించి ప్రతిభ చాటారు.

పది ఫలితాల్లో 79.88 శాతం ఉత్తీర్ణత





వీపనగండ్ల : మండలంలో 169 మంది విద్యార్థులకు గాను విద్యార్థు లకు గాను 135 మంది విద్యార్థులు ఉత్తీర్ణు ల య్యారు. పదవ తరగతి పరీ క్షల్లో 79 .8 8 శాతం ఉత్తీ ర్ణత సాధించడం జరిగిందని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ బుధవారం ఒక ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఇంగ్లీష్ మీడియంలో జెడ్.పీ. హెచ్.ఎస్ కల్వరాల, భావన్ 9.7 మండల సెకండ్ సంతోష్ కుమార్ 8.3 తెలుగు మీడియంలో మండల టాపర్ గా వీపనగండ్ల కస్తూర్బా గాంధీపాఠశాల విద్యార్థిని కళ్యాణి 8.8, మండల సెకండ్ గోవర్ధ నగిరి జెడ్ పీహెచ్ ఎస్ పాఠశాల ఎం. ప్రవళిక సాధించినట్లు పేర్కొన్నారు.

మండల టాపర్‌గా లిటిల్ స్టార్ విద్యార్థి



పానగల్ : పదో తరగతి పరీక్షల ఫలితాల్లో మండలంలోని తెల్ల రాళ్లపల్లి లిటిల్ స్టార్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వంద శాతం రిజల్ట్ సాధించి పానగల్ మండల్ టాపర్గా నిలిచింది. విద్యార్థులు ప్రతిభ కన బర్చడం పట్ల వారి తల్లిదండ్రులు, మండల ప్రజలు, పాఠశాల ఉపా ధ్యా యులు ప్రత్యేకంగా అభినందించారు. ఆ పాఠశాలకు చెందిన విద్యార్థి సి జాతిన్ టెన్ బై టెన్ జీపీఏ సాధించి పాన్గల్ మండల్ టాపర్‌గా నిలిచాడు. దీంతో మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ ,మండల ప్రజలు ప్రజా ప్రతినిధులు ప్రత్యేక అభినందించారు. పాఠశాలలో 27 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

ఇంజమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు



గట్టు : మండలంలోని ఇందువాసి గ్రామంలో జరిగే ఇంజమ్మ అవ్వ జాతర సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ అమ్మవారిని బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకుడు మోహన్ ఇంట్లో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, కార్యదర్శి నరేష్, ఉపాధ్యక్షుడు దయాకర్ , నాయకులు ఆలూరు వెంకట్రాములు, ఉలిగెప్ప, సోషల్ మీడియా ఇన్చార్జ్ వీరేష్, బోర్సు వీరేష్, నరసింహులు, జమ్మన్న, రఘుపతి విష్ణు, శ్రీనివాస్ యాదవ్, ప్రేమ్ రాజ్, గోపాల్, మీసాల కృష్ణన్న, ఆశన్న, అంజి, భీమన్ గౌడ్, భూపతి నాయుడు, నేతన్న, జగదీశ్ గుండన్న, కృష్ణ , దానియల్ తదితరులు పాల్గొన్నారు.

విందుకు హాజరైన యువత

గట్టు మండలం ఇందువాసి గ్రామంలో గ్రామదేవత ఇంజమ్మ అవ్వ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ మిత్రబృందం, నడిగడ్డ యువ నాయకులు జై నడిగడ్డ యువత గట్టు మండల సమన్వయకర్త ఇందువాసి కార్తిక్ నాయుడు ఆహ్వానం మేరకు విందుకు హాజరయ్యారు. కార్యక్రమంలో జై నడిగడ్డ యువత జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ బొమ్మల రామకృష్ణ, జిల్లా సలహాదారుడు బొప్పల శ్రీనివాసులు, సమన్వయ కర్తలు పవన్ కుమార్ , కుర్వ వీరేష్ , బోయ సత్యం, రామాంజనేయులు (అంజి), రమేష్ గౌడ్ , సురేష్ గౌడ్ ,గట్టన్న, అయిజ మండల సమన్వయకర్తలు అంజి వీరన్న గుండ్ల హనుమంతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



పోటీ పరీక్షల పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే



ధరూర్ : కేసీఆర్ స్టడీ సర్కిల్ ద్వారా ఎమ్మెల్యే సొంత నిధులతో తయారు చేయించిన గ్రూప్స్, ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ పోటీ పరీక్షల కోసం సిద్ధం చేసిన రూ. 2.20లక్షలు విలువ చేసే పుస్తకాలను జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం జిల్లా గ్రంథాలయానికి వితరణ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్ర భుత్వం ఇప్పటికే వివిధ ఉద్యోగాల కోసం అనేక నోటిఫికేషన్లు విధుల చేసిందందని పేర్కొన్నారు. యువత ఏకగ్రతతో చదివి కొలువులు సాధించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా గత ఆరేళ్లుగా కేసీఆర్ స్టడీ సర్కిల్ ద్వారా సొంత నిధులతో నాణ్యమైన ఫ్యాకల్టీ చేత వేలాది మంది యువతకు డీఎస్సీ, గ్రూప్స్, పోలీస్ కానిస్టేబుల్ కోచింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రంథాలయానికి అందజేసే పోటీ పరీక్షల పుస్తకాలను గ్రంథాలాయానికి వచ్చే అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ జంబూ రామన్ గౌడ, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చెన్నయ్య, పీఏసీఎస్ చైర్మన్ సుభాన్, ఎంపీపీ విజయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు కురుమన్న, నరేందర్ రెడ్డి, శ్రీరాములు, సంటెన్న, జిల్లా గ్రంథాలయ అధికారి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులందజేత

ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్య బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కేటీ దొడ్డి, ధరూర్ మండలాలకు చెందిన పలు గ్రామాల లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. కృష్ణ, గోపాల్ రెడ్డి, తిమ్మప్ప,చిన్న నర్సింహులులకు ఒక్కొక్కరికీ రూ. 60వేలు, కృష్ణా రూ.44500లు,ఫక్రుద్దీన్‌కు రూ.28000లు, మాస్టర్ శరత్‌కు రూ.26000లు, దిందప్పకు రూ.20000లు, లక్ష్మికి రూ.18000ల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేశవ్, రైతుబంధు అధ్యక్షులు జమ్మిచేడు చిన్నయ్య, గట్టు ఎంపీపీ విజయ్ కుమార్, కేటీ దొడ్డి జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీలు రామకృష్ణ నాయుడు, సుదర్శన్ రెడ్డి, సర్పంచులు నర్సిములు, నారాయణ, తిమ్మప్ప, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చక్రదర్ రావు, కుర్మన్న, జంగిలప్ప, ఎంకన్ గౌడ్, రామిరెడ్డి, హనుమంత్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి వినతి..

ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అంజి , వివిధ మండలాల అధ్యక్షులు తిమ్మప్ప , భాష , సురేష్ , జయన్న కిరణ్ పాల్గొన్నారు.





బీపీఎంలకు శిక్షణ

వనపర్తి రూరల్ : వనపర్తి పోస్టల్ సబ్ డివిజన్‌లో బీపీఎంల సమా వేశం నిర్వహించారు బీపీఎంలు, పీ ఎల్ ఐ, ఆర్ పీ ఎల్ ఐ ,ఐపీపీబీ, ఎంఎస్ ఎస్సీలలో శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశానికి. వనపర్తి డివిజన్ పోస్టల సూపరింటెండెంట్ దేవిరెడ్డి సిద్దార్థ హాజరై మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో 2022-23లో బాగా పనిచేసిన బీపీఎం లను సత్కరించారు. ఎండీ మసూద్, ఆర్. వీరరామ్, అబ్దుల్ సమీ, కె సురేష్ కుమార్, హెచ్ కిషోర్ తదితరులు అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ అభిన్ శర్మ, పోస్ట్ మాస్టర్ వనపర్తి హెచ్ ఓ శివ కుమార్,శిరీష, పి.బాలశేఖర్ గౌడ్, రాము,శివాజీ రాజ్, మల్లేష్ం పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ- అచ్చంపేట

పదర మండల పరిధిలోని వంకేశ్వరం గ్రామానికి చెందిన రాజగిరి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యానికి గురై ఆర్థిక సహాయం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మంజూరైన రూ.2లక్షల 25వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితుడికి బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆపదలో ఉన్న వారికి ఉపయోగపడే విధంగా అపన్న హస్తం అందిస్తూ, వారికీ అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా పెద్దదిక్కుగా సీఎం కెసిఆర్ , ప్రభుత్వం తోడుగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో మద్దిమడుగు ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ విష్ణుమూర్తి, సింగిల్ విండో డైరెక్టర్లు శంకర్ మాదిగ, సురేష్ రెడ్డి, యువ నాయకులు బైకని నాగరాజు పాల్గొన్నారు.



పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన నాగర్ కర్నూలు జిల్లా విద్యార్థులు

- విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవ తెలంగాణ- కందనూలు

పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదల అయ్యాయి. హైదరాబాద్‌లో ఉదయం 12:00 గంటలకు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. నాగర్ కర్నూలు జిల్లావ్యాప్తంగా బాలికల హవా కొనసాగగా..ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లా స్థాయిలో నాగర్ కర్నూలు జిల్లా మొదటి స్థానం, రాష్ట్రస్థాయిలో నాగర్ కర్నూల్ జిల్లా 12వ స్థానంలో నిలిచాయి. కాగా.. 10/10 జీపీఏను 65 మంది విద్యార్థులు సాధించారు.జిల్లా వ్యాప్తంగా 76 పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయి.1342 మంది విద్యార్థులు 9 జిపిఏ మార్కులు సాధించారు. కస్తూర్బాలో 24 మంది విద్యార్థులు 9 మార్కులు ప్రభంజనం సృష్టించారు.నాలుగు కేజీబీవీలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయి.మార్కులు తిరిగి లెక్కించడానికి రీ కౌంటింగ్ కోసం రూ.500, రీ వెరిఫికేషన్‌కు ఒక్కొక్క సబ్జెక్టుకు రూ.1000 చొప్పున చెల్లించాలి. జూన్ 14 నుంచి అడ్వాన్సడ్ సప్లిమెంటరీ పరీక్షలు ఉండనుండగా.. ఫలితాలపై జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూలు జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో కలిపి బాలురు 5,214, బాలికలు 5,358 మొత్తం 10572 మంది పరీక్షకు హాజరు కాగా.. ఇందులో బాలురు 4,660, బాలికలు 4,922 మొత్తం 9,582 మంది ఉత్తీర్ణత సాధించారు. సత్తా చాటిన కేజీబీవీ విద్యార్థులుకేజీబీవీ విద్యార్థులు సత్తా చాటారు. జిల్లావ్యాప్తంగా 20 కేజీబీవీల్లో 808 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా.. 733 మంది ఉత్తీర్ణులయ్యారు. 24 మంది విద్యార్థులు 9 జీపీఏ సాధించారు. నాలుగు కేజీబీవీలు 100% ఉత్తీర్ణత సాధించాయి. జిల్లాను పది ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 12వ స్థానంలో ఉమ్మడి జిల్లాలో మొదటి స్థానం నిలిపిన డీఈవో డాక్టర్ గోవిందరాజును కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అభినందించారు.పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అభినందనలు తెలిపారు.



విద్యార్థులకు కలెక్టర్ అభినంధనలు

నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్రస్థాయిలో 12వ స్థానంలో నిలిచినందుకు జిల్లా విద్యాధికారిని కలెక్టర్ అభినందించారు.బుధవారం సాయంత్రం డిఇఓ గోవిందరాజులు జిల్లా కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్చని అందజేసి మిఠాయి తినిపించారు.పదో తరగతి వివరాలను అందజేశారు. ఆయన వెంట పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు కేజీబీవీల పర్యవేక్షణ అధికారి సూర్య చైతన్య ఉన్నారు.

భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



కందనూలు : హెల్త్ సబ్ సెంటర్ డయాగ్నస్టిక్ సెంటర్ తదితర భావన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆదేశించారు బుధవారం కలెక్టర్ తన చాంబర్లో హెల్త్ సెంటర్ హెల్త్ నిర్మాణాలపై సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆరోగ్య శాఖకు సంబంధించిన 107 హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖకు 64 , టి.ఎస్. యం.ఎస్.ఐ. డి.సి కి 21, ఐ.టి.డి. ఎ కు 22 సెంటర్ల నిర్మాణ బాధ్యతలు అప్పగించారు. సమావేశంలో ఈ నసీరుద్దీన్ ,పంచాయతీరాజ్ ఈ.ఈ దామోదర్ ,జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సుధాకర్ లాల్, పంచాయతీ రాజ్ ఈ. ఈ. దామోదర్, నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాలలో శ్రీచైతన్య, బ్రిలియంట్ విద్యాసంస్థల ప్రభంజనం

నవతెలంగాణ- కల్వకుర్తి



పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కల్వకుర్తి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల, బ్రిలియంట్ పాఠశాలలు ప్రభంజనం సృష్టించాయి. పాఠశాలలో చదువుతున్న పలువురు విద్యార్థులు 10 జీపిఏ సాధించారు. శ్రీ చైతన్య పాఠశాలలో మొత్తం 46 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా అందులో ఇద్దరు 10 జీపిఏ సాధించారు. బ్రిలియంట్ పాఠశాలకు చెందిన సాయి హస్సిత, సాయి హర్షిత్, నిఖిల్ 10 జీపిఏ సాధించారు. వారితో పాటు మరికొంతమంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వారిని పాఠశాల యాజమాన్యం అభినందించారు.

వీవోఏలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి

కందనూలు : వీవో ఏ లను సేర్పు ఉద్యోగులుగా గుర్తించాలని వివోఏల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పర్వతాలు డిమాండ్ చేశారు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివో ఏ లను సేర్పు ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివో లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని పని భారం తగ్గించాలని ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని ఆన్లైన్ పనులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ ,కోశాధికారి అశోక్ ,వివో ఎల్ పాల్గొన్నారు.

ప్లాట్ల ఆక్రమణ పై పోలీసులకు ఫిర్యాదు..

నవతెలంగాణ- వెల్దండ



వెల్దండ మండల పరిధిలోని చెరుకూరు గ్రామపంచాయతీ శివారులోని సర్వే నెంబర్ 535 , 537 , 538 ,539 లలో గల ప్లాట్లను హైదరాబాద్ ప్రాంతానికి చెందిన ఓబిడ్ బిన్ నాసర్ అక్రమణ చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని సయ్యద్ అమీదుద్దీన్ బుధవారం వెల్దండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సయ్యద్ అమీదుద్దీన్ గత రెండేళ్ల క్రితం చెరుకూరు శివారులోని మహమ్మద్ కాలనీ వెంచర్ లో ప్లాట్లు నెంబర్ 137 ,138 ,139 ,151,152 153 లలో 956 గజాల భూమి కొనుగోలు చేశారు. ఇట్టి భూమినీ ఓబిడ్ బిన్ నాసర్ అనే వ్యాపారి వ్యవసాయ భూమిగా మార్చి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని సయ్యద్ అమీదుద్దీన్ వెల్దండ పోలీసులకు ఫిర్యాదు అందజేసి తగు న్యాయం చేయాలని కోరారు.

పది విద్యార్థులకు టీఎస్‌యూటిఎఫ్ అభినందనలు

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లాలో చక్కని ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ అభినందనలు తెలియజేసింది. జిల్లాలో 90.87 శాతం సాధించి రాష్ట్రంలో 12 వ స్థానాన్ని సాధించేలా కృషి చేసిన అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డా.యం.శ్రీధర్ శర్మ పత్రికా ప్రకటన విడుదల చేశారు. గత ఏడేళ్లగా పదోన్నతులు లేకుండా ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత వలన విద్యార్థులు నాణ్యమైన విద్యకు నోచుకోలేకపోయారని చాలా పాఠశాలల్లో ఇద్దరు ముగ్గురు ఉపాధ్యాయుల పని భారం ఒక్క టీచరు పైననే పడటం వలన వారు తీవ్ర పని వత్తిడికి లోనవుతున్నారని దాని ప్రభావం ఫలితాలపై పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్రకమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య,కె.శంకర్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి, కోశాధికారి జె.బాల్ రాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లు, మరియు జిల్లా కార్యదర్శులు ఉన్నారు.

మండల టాపరుగా భరత్ రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

పదవ తరగతి పరీక్షల్లో మండలంలో ప్రభుత్వ ప్రవేటు పాఠశాలలు అద్భుత ఫలితాలు సాధించాయి. మండలంలో మొత్తం పది పాశాలలు మంచి ఫలితాలు వచ్చాయి. 89.41 శాతం ఉత్తీర్ణత సాధించాయి. తిమ్మాజీపేట ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో వందశాతం విద్యార్థుల ఉత్తీర్ణులయ్యారు. తిమ్మాజీపేట గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేటు పాఠశాలలో చదివిన భరత్ రెడ్డి 9.3 జీపిఏ సాధించి మండల టాపర్గా నిలిచాడు. అలాగే మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చదివిన సంధ్య 9.2 జీపిఎస్ సాధించారు. అలాగే శాంతినికేతన్ విద్యాలయంలో చదివిన సందీప్ 9.2 జీపిఏ సాధించారు. మండలంలో మొత్తం 340 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 304 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ

నవ తెలంగాణ- కందనూలు


నాగర్ కర్నూల్ జిల్లా మండల పరిధిలోని గన్యాగుల. పెద్దముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గన్యాగుల గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... జిల్లాలో కంటి వెలుగు అమలును విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు.ఏ విధమైన అలసత్వం ప్రదర్శించకుండా నిర్దేశించిన లక్ష్యం చేరాలని సూచించారు. అనంతరం లబ్దిదారులతో మాట్లాడి కంటి అద్దాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా. యూసఫ్ నవీద్, డీపీఓ రెణయ్య, ఈ.డి.ఎమ్.సందీప్ పర్యవేక్షణ అధికారి కేశవులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్ ఓసి లెటర్ అందజేత

కందనూలు : నాగర్ కర్నూల్ మండలంలోని శ్రీపురం గ్రామానికి చెందిన జంగేంద్రమ్మ ఇటివల చెరుకు మిషన్ లో చేయి పడి తీవ్రంగా గాయపడ్డారు. వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల మెరుగైన వైద్య చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో, గౌరవ ఎమ్మెల్యే శ్రీ మర్రి జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రి లో మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 1 లక్ష 25 వేల రూపాయల ఎల్ ఓ సి లెటర్ మంజూరు చేయించారు. అనంతరం బుధవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, పాల్గొన్నారు..

రక్తదాన శిబిరం విజయవంతం

కల్వకుర్తి : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం అయింది. ఈ శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రారంభించారు. 25 మంది దాతలు రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో రక్తదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివరాం, డాక్టర్ యశోద, నాయకులు భావాండ్ల మధు, కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్ రెడ్డి, బన్నే శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



త్వరలో విస్తృతస్థాయి సమావేశాలు

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ కార్యాలయంలో బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ డి.అరవింద్ చారి ఒక ప్రకటనలో మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మండలాల వారిగా కుల సంఘం నాయకులతో త్వరలో విస్తృతస్థాయి సమావేశాలు త్వరలో విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించ బడతాయని అన్నారు. ఈ సమావేశానికి అన్ని కుల సంఘాల నాయకులు తమ హక్కులను సాధించుకోవడానికి కృషి చేయాలని అన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని ప్రభుత్వ విప్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వైద్యానికి వచ్చిన గర్భిణీ స్త్రీలు, రోగుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యానికి వచ్చిన ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యాన్ని అందించి వారిని సంపూర్ణమైన ఆరోగ్యవంతులుగా, క్షేమంగా ఇంటికి పంపించేందుకు డాక్టర్లు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, జడ్పిటిసిలు మంత్రియా నాయక్, రాంబాబు నాయక్, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : నాగర్ కర్నూల్ జిల్లా వికలాంగుల అధ్యక్షుడు రాజశేఖర్ పై మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ అనుచరులు దాడి చేయడం పిరికిపంద చర్య అని ప్రభుత్వ విప్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం దాడిలో తీవ్రంగా గాయపడ్డ రాజశేఖర్ ను హైదరాబాద్ ఆరెంజ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అర్ధరాత్రి హాస్పిటల్ కి వెళ్లి రాజశేఖర్ ని పరామర్శించారు. దాడి జరిగిన విషయాన్ని తెలుసుకొని దాడి చేయించిన వారిని, దాడి చేసిన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించారు. రాజశేఖర్ కు న్యాయం జరిగే విధంగా అన్ని విధాలుగా నేనున్నానని భరోసా కల్పించారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించి, ధైర్యాన్ని ఇచ్చారు.

రాజ్యాంగ హక్కులను హరిస్తున్న మనువాద పాలకుల విధానాలను ఐక్యంగా ప్రతిఘటించాలి : కేవీపీఎస్

నవ తెలంగాణ- కందనూలు



రాజ్యాంగ హక్కులను హరిస్తున్న మనువాద పాలకుల విధానాలను ఐక్యంగా ప్రతిఘటించాలని కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి రాధాకృష్ణ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగల్ విండో ఫంక్షన్ హాల్లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో మనువాదాన్ని ప్రతిఘటిద్దాం రాజ్యాంగాన్ని రక్షించుకుందాం రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించుకుందామని బుధవారం సెమినార్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను హరిస్తున్న బీజేపీ మతోన్మాద విధానాలను ఐక్యంగా ప్రతిఘటించాలని దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కులం మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని తీసివేసి మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేయటానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. దళితులు ప్రతి ఒక్కరూ తీవ్రంగా ప్రతిఘటించాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్ల ప్రకారం ఖాళీ ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు సలీం, శ్యాంసుందర్ శివవర్మ, కృష్ణమూర్తి.హనుమంతు, జగన్, సత్యనారాయణ రాజు అశోక్ పాల్గొన్నారు.

రాజశేఖర్ పై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

నవ తెలంగాణ - కందనూలు

రాజశేఖర్ పై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఎన్‌పిఆర్‌డి. వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు,కోట్ల గౌతమ్ అన్నారు. గతంలో వికలాంగులను కించపరుస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ మాట్లాడిన మాటలపై హైకోర్టులో పిటిషన్ వేసినందుకు కక్షగట్టి వంశీకృష్ణ అనుచరులు దాడికి పాల్పడ్డారు. వికలాంగుడు అని కూడా చూడకుండా దాడి చేసి తీవ్రంగా గాయపరిచి ఆసుపత్రి పాలు చేసిన వారిపై పోలీసులు దర్యాప్తు చేసి 2016 వికలాంగుల రక్షణ చట్టం 92 ఎ, 92 బి ప్రకారం కేసు నమోదు చేసి చర్యలు చేపట్టాలి. బాధ్యత కలిగిన ప్రధాన ప్రతిపక్ష రాజకీయ పార్టీలో ఉండి, నడి బజార్ లో అందరూ చూస్తుండగా వికలాంగుడి పై గుండాయిజం చేయడం సరైన చర్య కాదు. పోలీసులు కాంగ్రెస్ నాయకుల ఒత్తిడికి లొంగకుండా కేసు నమోదు చేయాలి. రాజశేఖర్ కు ఏదైనా జరిగితే కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాల్సి ఉంటుంది. రాజశేఖర్ కు న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం.

ఉపాధి కూలీలకు కనీస వేతనం 600 ఇవ్వాలి




తెలకపల్లి : ఉపాధి కూలీలకు కనీసం వేతనం 600 ఇవ్వాలని నాగర్ కర్నూల్ జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి కూలీలతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు 210 రోజుల పని దినాలు కల్పించాలని వారం వారం కూలి డబ్బులు చెల్లించాలని వారు కోరారు.కార్యక్రమంలో గ్రామ సీపీఐ(ఎం) , సీఐటీయూ నాయకులు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండనే : సీపీఐ(ఎం)



తెలకపల్లి : పేదల పక్షాన నికరంగా నిలబడి ప్రజా సమస్యలపై పోరాడేది ఎర్రజెండ నేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గడ్డంపల్లీ గ్రామంలో సిపిఎం జెండాను వారు ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక ,కర్షక వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కులం, మతం పేరుతో ప్రజలను విడదీసి పాలించేందుకు ప్రయత్నిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు కార్మికులపై పాషవికంగా పని గంటలు పెంచి కార్పొరేట్ లకు దోచిపెడుతున్నదని అన్నారు ప్రతి కార్యకర్త నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడాలని అనగారిన వర్గాలకు అండగా నిలవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి జగదీశ్వర్ మల్లయ్య బిచన్న బలిశ్వర్ రాములు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



పెంట్ల వెల్లి : రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ పబ్లిక్ ప్రైవేటు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పొదిల రామయ్య అన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల మంది రవాణా రంగా కార్మికులు ఆధారపడి జీవిస్తున్న రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రవాణా రంగా కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ పబ్లిక్ ప్రైవేటు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పొదిల రామయ్య మండల కేంద్రంలో జరిగిన రవాణా రంగా కార్మికుల సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోసిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం రవాణా రంగా కార్మికులు నరేష్, నరసింహ, శ్రీనివాసులు, వినోద్, నరేష్, ఖలీల్, రాజు, మహేష్, బాలు, రవి తదితరులు పాల్గొన్నారు.

వెనుబడిన జిల్లాలకు మూడేండ్లుగా నిధులు ఇవ్వాలి : డివైఎఫ్ఐ



కందనూలు : ఊసేలేని గిరిజన యూని వర్సిటీని, కలగానే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ.. అటకెక్కిన ఐటీఐఆర్,వెనుబడిన జిల్లాలకు మూడేండ్లుగా నిధులు ఇవ్వాలి. డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి శివ వర్మ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో శ్రీనివాసులుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాం నాయకులు శివకుమార్, డివైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు అశోక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

10 ఫలితాలలో 95 శాతం

నవతెలంగాణ - తెలకపల్లి



తరగతి 2023 పబ్లిక్ పరీక్ష ఫలితాలలో మండలంలోని మొత్తం 703 మంది విద్యార్థులు హాజరు కాగా668 మంది ఉత్తీర్ణులైనట్లు మండల విద్యాధికారి ఎస్ చంద్రుడు నాయక్ బుధవారం తెలిపారు. మండలంలో మొత్తం 95% ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు కేకే రెడ్డి పాఠశాలకు చెందిన సి అలేఖ్య, ఎండి జీసన్ అనే విద్యార్థులు 10 జీపిఏ పాయింట్లు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా ఎం జె పి బి సి బాలుర పాఠశాలలో భాను ప్రకాష్, చరణ్ ,అఖిల్ గౌడ్ అనే విద్యార్థులు10 జీపిఏ పాయింట్లు సాధించారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనిత అనే విద్యార్థి9.8 జీపిఏ పాయింట్లు సాధించింది. సిద్ధార్థ పాఠశాలలో మేఘన అనే విద్యార్థి 9.8 జీపిఏ పాయింట్లు సాధించారు. సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఆర్ పల్లవి,9.7 జీటిఏ పాయింట్లు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ కే సాయిలత తెలిపారు.

పదిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ- బిజినేపల్లి



మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షలో చక్కటి ప్రతిభను కనబరిచి మంచి ఉత్తీర్ణత శాతం సాధించారు. మండలంలోని పాలెం జిల్లా పరిషత్ పాఠశాల లోని విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో 56 మంది తెలుగు మాధ్యమంలో 47 మందికి మొత్తం 103 మంది విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారు అందులో ఆంగ్ల మాధ్యమంలో జక్క దేవకి 9.8 జీపి తోపాటు మండల టాపర్ గా నిలిచింది. అదేవిధంగా 9.5 జీపి దించిన చందన మండల రెండవ స్థానంలో నిలిచింది. అదేవిధంగా తెలుగు మాధ్యమంలో వి పల్లవి 9.0 జీపి సాధించి మండల టాపరిగా నిలిచింది ఈ విద్యార్థులను మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి ఇన్చార్జి హెచ్ఎం వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి రాజు పూర్ణ చంద్రకళ దేదీప్య శ్రీ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మండలంలో టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి ఎం సునీల్ 9.7 జీపి సాధించడం జరిగిందని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ వారికి అభినందనలు తెలిపారు.

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

కోడేరు : కోడేరు నుండి నాగులపల్లి గ్రామానికి డబల్ లైన్ బిటి రోడ్డు నిర్మాణానికి 7 కోట్ల 53 లక్షల రూపాయలు నాగులపల్లి నుంచి రాజాపూర్ వెళ్లే బ్రిడ్జి నిర్మాణానికి రెండు కోట్ల 10 లక్షలు ముత్తిరెడ్డిపల్లి గ్రామంలో 2 కోట్ల 45 లక్షల నిధులతో బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే బీర హర్షవర్ధన్ రెడ్డి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎన్నో దశబ్దాలుగా పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజ్ఞా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పేదింటి ఆడబిడ్డకు అండగా తెలంగాణ ప్రభుత్వం,



కోడేరు : మండల కేంద్రంలోని కోడేరు, వివిధ గ్రామాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్. చెక్కులను ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నిరుపేద ప్రజలకు ఆడబిడ్డల పెండ్లికి సీఎం కేసీఆర్ పెద్దన్నగా నిలిచి రూ. 1,00,116అందజేస్తున్నారన్నారు.పేదింటి ఆడపిల్లలు సంతోషంగా ఉండాలి అనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మీ , షాదిముబారక్ పథకాల ద్వారాఅందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకటస్వామి, మండల అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జగదీశ్వర్ రావు, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు ..తదితరులు పాల్గొన్నారు.

పాలెం డిగ్రీ కళాశాలలో జాతీయ సదస్సు

బిజినేపల్లి : మండలంలోని పాలెం గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో లితెలుగు సాహిత్యంలో ఉత్పత్తి వృత్తులు –అధ్యయనంలి అనే అంశంపై రెండు రోజుల జాతీయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ సభాధ్యక్షతన సదస్సు ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డిఎస్ఆర్ రాజేందర్ సింగ్రు, ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ కాశీం రు హాజరయ్యారు. కీలకోపన్యాసం ప్రసిద్ధ తెలంగాణ చరిత్రకారులు డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కవులు,రచయితల తో పాటు మైసూర్ యూనివర్సిటీ అధ్యాపకులు బి. వెంకటేశ్వర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ రాజారత్నం గారు,అధ్యాపకులు కృష్ణయ్య, నాగరాజు, సుష్మ, శివ, రాధాకుమారి, స్వప్న ,నాగలింగం, రామకృష్ణ, గోవిందు యాదగిరి మొదలైన వారు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పివీ రావు

పెద్దకొత్తపల్లి : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన పివి రావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎం శంకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పివి రావు 74 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ముచ్చ పోతు శంకర్ ,నాగర్‌కర్నూల్ జిల్లా ప్రెసిడెంట్ మారేడు యాదగిరి ,సలహాదారు తలారి లక్ష్మణస్వామి ,జాయింట్ సెక్రెటరీ జెట్టి కురుమయ్య , కొల్లాపూర్ తాలూకా ఇన్చార్జ్ దాసరి వెంకటస్వామి ,పెద్దకొత్తపల్లి మండలం ప్రెసిడెంట్ బండి సుబ్బయ్య ,జనరల్ సెక్రెటరీ చింతకింది విష్ణు ఉన్నారు.

గ్రామాలాభివృద్ధి తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

పెద్దకొత్తపల్లి : రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనదే ప్రభుత్వాలు ధ్యేయమని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మారేడుమన్ దీన్నే గ్రామంలో 20 లక్షల రూపాయలతో ఫార్మేషన్ రోడ్డు నిర్మాణానికి కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి భూమి పూజ చేశారు. జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్ జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ సర్పంచ్ గన్నోజుల సునీత, శ్రీరామకృష్ణ ,ఆచారి ,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పినాగరాజు, హర్ష యువసేన తాలూకా నాయకులు రవి నాయక్ ,సర్పంచ్ రామ్ లాల్ నాయక్ ,ఎంపీటీసీలు ప్రతాపరెడ్డి ఆంజనేయులు, టీఆర్ఎస్ నాయకులు మేకల చంద్రయ్య, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఎ.

సీసీ రోడ్డు పనులు సర్పంచ్. ప్రారంభం



వంగూరు : ఎమ్మెల్యే నిధుల నుండి 20 లక్షలు 4 సీసీ రోడ్లు వంగూరు మండలంలోని సర్వారెడ్డిపల్లి తండా గ్రామంలో వేస్తున్నామని సర్పంచ్ బుజ్జి సూర్య నాయక్ ఎంపీటీసీ జీవన్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండా గ్రామాలు ఒకప్పుడు అభివృద్ధికి ఆమన దూరంలో ఉండేవి అని ప్రస్తుతం మాత్రం అలా జరగకుండా అభివృద్ధి పనులలో ముందంజలో ఉన్నామని వారు తెలిపారు. తండా గ్రామంలో నాలుగు చోట్ల నాలుగు సీసీ రోడ్లు వేయడం ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ అర్యానాయక్ లచ్చు నాయక్ లక్పత్ నాయక్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాల కంటే ప్రభుత్వ కళాశాలలో ఆణిముత్యాలు.

నవ తెలంగాణ - వంగూరు

కార్పొరేట్ కళాశాలల కంటే ప్రభుత్వ కళాశాలలోనే మెరుగైన విద్య ఉంటుందని వంగూరు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. ఇందుకు నిదర్శనం మీనుగు మల్లేష్ అనే విద్యార్థి కామర్స్ లో99 మార్కులు సాధించడం అంటే ఆశా తమాషా కాదని కళాశాల బృందం అభినందించారు. ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీ లావణ్య 894, బైపీసీ పూజిత 890, మొదటి సంవత్సరం ఎంపీసీ హర్షిని 442, బైపీసీ విద్యార్థిని వర్షిని 438, ఈ విధంగా 94.7 శాతం మార్కులు సాధించారని అభినందనలు తెలిపారు.

ప్రయాణికులకు ఇబ్బంది కల్గించొద్దు



నారాయణపేట టౌన్ : ప్రయాణికులకు ఇబ్బంది కల్గించొద్దని నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ను నారాయణపేట కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని బస్ డిపో మేనేజర్ ఆంజనేయులను ఆదేశించారు. బస్టాండులో ప్రయాణికులకు తాగునీరు, మరుగుదొడ్లు సౌకర్యం కల్పించాలని, ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు నిర్వహించే విధంగా చూడాలని అన్నారు. బస్టాండ్‌లో నీటి నిల్వలు ఉండకుండా చూడాలని మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు నిర్వహించాలని అన్నారు. మిషన్ భగీరథ కనెక్షన్ ద్వారా నీటి సరఫరా కల్పించాలని మున్సిపల్ ఏఈకి సూచించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ ఆంజనేయులు, మున్సిపల్ ఏఈ మహేష్ ,శానిటరీ, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి : ఎస్పీ



ధరూర్ : పాఠశాలలు, కళాశాలలకు వేసవి సెలవులు రావడంతో పిల్లలు, యువకులు ఎండ వేడిమి నుంచి సేదతీరటానికి ఈత కోసం జలాశయాల వద్దకు వెళ్లి పలు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందనీ ఎస్పీ కే సృజన ఒక ప్రకటనలో తెలిపారు. ఈత సరదా కుటుంబంలో విషాదాన్ని నింపే అవకాశం ఉందని, ఈత సరదా విషాదం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని, ఈత నేర్చుకునే చిన్నారులు, యువతీ, యువకులు ఈత వచ్చిన వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాలు,చెరువులు, కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గ్రామ పోలీస్ అధికారుల ద్వారా గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధుల ద్వారా యువకులు ఈతకు వెళ్లేట ప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. జలాశ యాల వద్ద హెచ్చరిక సూచికలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

ప్రసవాల సంఖ్య పెంచాలి



ఊట్కూర్ : ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామ్ మనోహర్ రావు అన్నారు బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల ఆరోగ్య కార్యక్రమాలు నూటికి నూరు శాతం లక్ష్యంగా సాధించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయండి సమావేశానికి నేను కూడా హాజరవుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వంశీ , ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ , వైద్య సిబ్బంది సునంద , గోవిందరాజ్ , ఫార్మసిస్ట్ శ్రీనివాస్ , స్టాఫ్ నర్స్ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

'పది' ఉత్తీర్ణతలో గురుకులాలు బేష్

ఉండవెల్లి : పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఉత్తీర్ణతలో ప్రభుత్వ పాఠశాలల కన్నా గురుకులాలు బేష్ ఉత్తీర్ణత సాధించాయి. పుల్లూరు లోని జ్యోతిరావు పూలే గురుకులంలో 77 మంది విద్యార్థులు గాను 76 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ దేవన్న తెలిపారు. పుష్పలత 9.8 పూజిత 9.7 నిహారిక సాధించినట్లు తెలిపారు. మొత్తము 99శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మైనార్టీ గురుకులంలో 73మంది విద్యార్థుల గాను 69 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో.. ఉండవెల్లి ఉన్నత పాఠశాలలో 73 మంది విద్యార్థులకు గాను 67 మంది ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి శివప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలోని ఉండవెల్లిలో సౌమ్యకి 10/10 వచ్చినట్లు తెలిపారు. బైరాపురంలో ఉన్నత పాఠశాలలో 12 మంది గాన్ని 11మంది పాస్ అయినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ తెలిపారు. చెన్నుపాడు ఉన్నత పాఠశాలలో 21 మంది గాను 11 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు అ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ తెలిపారు. మానవపాడు ఉన్నత పాఠశాలలో 80 మంది విద్యార్థులు గాను 50 మంది ఉత్తీర్ణత సాధించినట్లు 70శాతం వచ్చిందని పేర్కొన్నారు. జల్లాపురం ఉన్నత పాఠశాలలో 70 మంది విద్యార్థులు గాను 55 మంది ఉత్తీర్ణులైనట్లు 80శాతం ఉత్తీర్ణత వచ్చిందని. తక్కశిల ఉన్నత పాఠశాలలో 40 మంది గాను 31 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. పుల్లూరు ఉన్నత పాఠశాలలో 27 మంది గాను 22 మంది ఉత్తీర్ణత వచ్చినట్లు. బొంకూరు ఉన్నత పాఠశాలలో 37 మంది గాను 34 మంది ఉత్తీర్ణులైనట్లు మండల విద్యాధికారి శివప్రసాద్ తెలిపారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెండులక్షల ఉద్యోగాలు

ధరూర్ : ప్రియాంక గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన టీఆర్ ఎస్ ప్రభుత్వం వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫల మైందన్నారు.ఉద్యోగ క్యాలెండర్‌ను ఆవిష్కరించి నిరుద్యోగ విద్యా ర్థులకు అండగా ఉంటుం దన్నారు. నిరుద్యోగ డిక్లరేషన్ ఆవిష్కరణ చేసిన ప్రియాంక గాంధీకి ధన్యవా దాలు తెలిపారు. త్వరలో నియోజకవర్గం సమస్యలపై ప్రతి మండల కేంద్రాన్ని సందర్శించే కార్యక్రమంతో ముందుకు వెళ్లే రూట్ మ్యాప్ సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు నారాయణ రెడ్డి, రాఘవేంద్ర, ఆనంద్, ఇసాక్ పాల్గొన్నారు.



పౌష్టికాహారం అందించాలి : కలెక్టర్



ఊట్కూర్ : అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులు, బాలింతలకు విధిగా పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు . బుధవారం మండలంలోని నిడుగుర్తి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల తల్లిదం డ్రులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని గర్భి ణులు, బాలింతలతో మాట్లాడారు. ప్రతి బుధవారం అంగన్వాడీ కేంద్రాలలో తల్లిదండ్రులతో అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్‌ల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తహీనత కలిగిన గర్భిణులు తీసుకో వాల్సిన పౌష్టిక ఆహారం, జాగ్రత్తలపై అందరూ కలిసి మాట్లాడతారన్నారు. ప్రభుత్వం గర్భిణులు, బాలింతలకు ఓ పూట భోజనం సమకూరుస్తుందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు హాజరై భోజనం చే యాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఉడకబెట్టిన కోడిగుడ్డు, , పాలు ప్రతిరోజు తప్పనిసరిగా తీసుకోవా లన్నారు. మూడు సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ లలో ఇచ్చే బాలామృతం ఫ్లస్‌ని పిల్ల లకు తినిపించాలని తల్లులకు సూచించారు. బాలామృతం తినిపిస్తే వారు ఖచ్చితంగా ఉండాల్సిన బరువులో ఉంటారని తల్లులకు అర్థమయ్యేలా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, సీడీపీఓ జయ , సూపర్వైజర్ గీత , అంగన్వాడీ టీచర్స్, గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రథమ స్థానం పొందడం హర్షణీయం : కలెక్టర్

ధరూర్ : ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల జోగులాంబ గద్వాల్ జిల్లా నుంచి రేణుక ఎంఎల్‌టీ రెండో సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రంలో ప్రథమ స్థానం పొందడం హర్షణీయమని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం కల్లెక్టరేట్ సమావేశం హాల్‌లో ఇంటర్మీడియట్ ఫలితాల్లో జోగులాంబ గద్వాల్ జిల్లా నుంచి రాష్ట్రంలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థిని రేణు కను సన్మానించారు. అలాగే ఇంటర్మీడియేట్ పరీక్షల్లో అత్యు త్తమ ఫలితాలు సాధించిన 30 మంది విద్యార్థిని ,విద్యార్థు లను కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రుల సమక్షంలో శాలు వాతో సన్మానించి బహుమతులను ప్రదానం చేసి అభినం దించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించడం సంతోషంగా ఉందని, ఇదే స్ఫూర్తితో పై చదువుల్లో ర్యాంకులు సాదించాలన్నారు. జి ల్లాలో మొదటి, రెండవ సంవత్సరానికి కలిపి 2068 మం దికి గాను1107 మంది ఉత్తీర్ణులయ్యారని, జిల్లా రాష్ట్రం లో ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ప్రభుత్వ రంగ కళాశాలల్లోని విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం హర్షణీ యమని, విద్యార్థులు భవిష్యత్తులో పోటీ పరీ క్షల్లో సైతం మంచి మార్కులు సాధించాలని అన్నారు. ప్రతిభ కనబర్చిన వారిలో జూనియర్ కళాశాల ఎం ఎల్ టి విద్యార్థిని కే.రేణుక,(986) సమీర్ 474, టి. రేణుక (487), వై. రాజేశ్వరి (486), విద్యార్థులు మంచి లక్ష్యాన్ని సాధించే ది శగా పట్టుదలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వారికి తగిన ప్రోత్సాహం అందించేందుకు తల్లిదండ్రులు, అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ డివిజనల్ అధికారి రాములు, జిల్లా ఇంటర్మీడియట్ కో ఆర్డినేటర్ హృదయ రాజు, దేవేందర్ రెడ్డి, వీరన్న రాములు, శాశిదర్, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





నెలాఖరు వరకు కొనుగోలు చేయాలి

జిల్లాలోని రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఈ నెల చివరి వరకు వరి ధాన్యం కొనుగోళ్లు చేయాలని క లెక్టర్ వల్లూరు క్రాంతి, ఎమ్మెల్యే బండ్లకృష్ణ మోహన్ రెడ్డి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో పౌర సరఫరాల శాఖ అధికారులు , మిల్లర్లతో సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ,కొనుగోలు చేసిన వెంటనే తరలించాలన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మిల్లర్లు అందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రైతులకు నష్టం జరుగకుండా తప్పని సరిగా ధాన్యాన్ని దిగుమతి చేసు కోవాలని అన్నారు. మీ సమస్యలపై స్టేట్ ప్రసిడెంట్ తో మాట్లాడి మీకు ఎలాంటి నష్టమా జరుగ కుండ చూస్తామని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో కాంట వేసిన ధాన్యం తడవ కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వాతా వరణ పరిస్థితులు సరిగా లేనందున మిల్లర్లు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రాములు , జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రేవతి , జిల్లా మేనేజర్ ప్రసాద్ రావు , రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. బుధవారం గద్వాల మండలం అనంతపురంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని, తేమ శాతం కాస్త అటు ఇటు ఉన్న తూకం వేయాలని అన్నారు. రైతులు కూడా ప్యాడీ క్లీనర్‌ల ధాన్యం తూర్పా రబట్టి తాళ్లు లేకుండా నాణ్యమైన ధాన్యం కేంద్రాలకు తెచ్చి ప్ర భుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అవసరమైన గన్నీ సంచులు, టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని నిర్వహకులకు సూచించారు. ట్యాబ్‌ఎంట్రీ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు71 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 565 మెట్రిక్ టన్నుల 70 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరి ంచారు. అనంతరం అనంతపురం గ్రామ శివారు, గద్వాల్ శివారులో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీ లించారు. కలెక్టర్‌తో పాటు జిల్లా పౌర సరఫరాల అధికారి రేవతి , జిల్లా మేనేజర్ ప్రసాద్ రావు , ఎంపీపీ ప్రతాప్ గౌడ్, తాహసీల్దార్ వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

బీజేపీని గద్దెదించాలి : సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు

ధరూర్ : దేశ ప్రజలను దగా చేస్తున్న దోపిడీదారుల ఏజెంట్ నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని తక్షణమే గద్దె దించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బీ. ఆంజనేయులు పిలుపునిచ్చారు. బుధవారం గద్వాలలోని గద్వాల్ మండలం సంగాల, ధరూర్ లోని మేకలసొంపల్లి, మర్లభీడు, ర్యాలంపాడు, గట్టు మండల కేంద్రం పాటు ఆలూరు, మాచర్ల, బల్గెర తదితర గ్రామాల్లో సీపీఐ ప్రజా పోరుయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా బీజేపీకి హటావో దేశ్ కీ బచావ్ అంటూ సీపీఐ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రజా పోరుయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరిస్తూ నయవంచన పాలన సాగిస్తుందని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత దేశంలోని అన్ని ప్రభుత్వ రంగాలు దివాలా తీసి తీవ్రమైన సంక్షోభం ఎదుర్కొంటు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం అచ్చేదిన్ అంటూనే పేదలు సామాన్య మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచే విధంగా ధరలు పెంచుతూ కార్పొరేట్ ధనవంతులకు మాత్రం అచ్చేదిన్ తెచ్చారని పేదలకు మాత్రం సచ్చే దినాలు వచ్చాయని ఆరోపించారు. అప్రజాస్వామిక బీజేపీ ప్రభుత్వం కొనసాగేందుకు అర్హత లేదని, వచ్చే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇంటింటికీ సీపీఐ పేరుతో ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని, సీపీఐ ప్రచార జాతల్లో పెద్ద ఎత్తున ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. తెరాస ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలు విస్మరిస్తున్నారని ఆరోపించారు. సీపీఐ ప్రజాపోరు యాత్రలో సీపీఐ గద్వాల్ నియోజకవర్గం ఇన్‌చార్జి రంగన్న, బహుజన రాజ్య సమితి వినోద్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు చెన్నయ్య, ఆశన్న, కళాకారుల బృందం జీవన్, కాశీం, శ్రీనాథ్, నరసింహులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దచెరువులో కంపచెట్ల తొలగింపు

ధన్వాడ : ధన్వాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నిదులతో మండల కేంద్రంలోని ధన్వాడ పెద్ద చెరువులోని కంపచెట్లను తొలగించారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నీరటి నర్సిములు నాయుడు ముదిరాజ్ ఆధ్వర్యంలో ధన్వాడ పెద్ద చెరువులోని కంప చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మాట్లా డుతూ త్వరలో నారాయణ పేట నియోజక వర్గ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డిని కలిసి వారి సహకారంతో ధన్వాడ పెద్ద చెరువు పుడికతీత, చెరువు కట్ట కంప చెట్లు తొలగించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సంద చిన్న నర్సిములు ముదిరాజ్, డైరెక్టర్లు గువలపల్లి బాలస్వామి ముదిరాజ్, బుడిది శ్రీనివాసులు ముదిరాజ్, మాజీ అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య, మాణిక్యాల బాలయ్య ముదిరాజ్, సంద బాలస్వామి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



'ఉపాధి' చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలి

- వ్య.కా.స జిల్లా కార్యదర్శి గోపాల్



నారాయణపేట టౌన్ : గ్రామీణ ప్రాంతాలలో కూలీలకు వరం లాంటి ఉపాధి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం నారాయణపేట మండలంలోని శాసన్ పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ వేసవిలో కూలీలకు వడదెబ్బ తగలకుండా టెంట్లు వేయాలని, ప్రథమ చికిత్స కిట్టు సరఫరా చేయాలని అన్నారు. లేనిచో వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. చట్టంలో కూలీలకు 14 రోజులలో డబ్బులు ఇవ్వాలని ఉన్నప్పటికీ అది అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత బడ్జెట్ కన్నా ఈసారి 20 శాతం నిధులు తగ్గించిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్రమంగా ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కూలీలు ఐక్యమత్యంగా ఉండి పోరాడి చట్టాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే ఉపాధి కూలీలకు పనిముట్లు గడ్డపార, పారా, గంప ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మోహన్, కూలీలు రామకృష్ణ,వెంకటప్ప, అంజప్ప, రాజేశ్వరి, లక్ష్మీ, అనంతమ్మ పాల్గొన్నారు.

రోడ్లపై గుంతలు పూడ్చాలి : సీపీఎం



అలంపూర్ : అలంపూర్ మండలంలోని లింగనవాయి గ్రామంలో గత కొంతకాలంగా అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని, వాటిని బాగు చేయాలని, కొత్త రోడ్లను ఎందుకు నిర్మించడం లేదని ఎంపీటీసీ చంద్రకళ ను బుధవారం సిపిఎం జిల్లా నాయకులు జీకే.ఈదన్న ప్రశ్నించారు. గ్రామంలో అంతర్గత రోడ్లు బాగోలేక ఇళ్ల ముందు వర్షపు నీరు నిల్వ ఉంటుందని, వాహనదారులు ఇబ్బంది పడడం ప్రమాదాల భారిన పడుతున్నారని అన్నారు. వచ్చేది వర్షాకాలం కావడం రోడ్లు గుంతలుగా మారడం వల్ల ప్రజలు మరింత ఇబ్బందులు పడే అవకాశం ఉన్నదని, తక్షణమే అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ నిధుల కొరత వల్ల పనులు చేయలేకపోతున్నామని, నిధులు వస్తే పనులు మొదలు పెడతామన్నారు. తక్షణమే నిధులు విడుదల చేసి రోడ్లు బాగు చేయాలని లేని పక్షంలో ప్రజలను సమీకరించి సంబంధిత కార్యాలయం ఎదుట ధర్నా చేపడ్తామని సీపీఎం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నరసింహులు, రాము, దిలీప్, ప్రదీప్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో వ్యక్తి మృతి



మల్దకల్ : మండల కేంద్రానికి చెందిన వెల్డింగ్ శ్రీనివాసచారి(56) పాముకాటుకు గురై మంగళవారం రాత్రి మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్నేహితుని పని నిమిత్తం నంది కొట్కూరుకు వెళ్లిన శ్రీనివాసులు వ్యవసాయ పొలంలో పాముకాటు వేసినట్లు తెలిపారు. చికిత్స పొందుతూ మృతి చెంది నట్లు తెలిపారు. శ్రీనివాసచారికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. అందరిలో కలిసిమెలిసి ఉండే శ్రీనివాసులు హఠాన్మరణం పట్ల పలువురు దిగ్భ్రాంతికి గురయ్యారు. అంత్యక్రియలు మల్దకల్లులో జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు.

రిలే నిరాహార దీక్షలు ప్రారంభం



నారాయణపేట టౌన్ : కోటకొండ మండల సాధన సమితి ఆధ్వర్యంలో కోటకొండ గ్రామపంచాయతీ ఆవరణలో అఖిలపక్ష నేతలు సీపీఎం జిల్లా కార్యదర్శి జీ..వెంకట్రామరెడ్డి, బీజేపీ సీనియర్ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా పార్టీ జిల్లా కార్యదర్శి బీ. రాము, డీసీసీ మాజీ అధ్యక్షులు కే. శివకుమార్‌రెడ్డిలు కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని బుధవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కోటకొండ మండల సాధన సమితి కో కన్వీనర్ కే కాశీనాథ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అన్ని విధాలుగా కోటకొండ గ్రామంలో మండలానికి కావాల్సిన వసతులు ఉన్నాయని కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని చాలాసార్లు కలెక్టర్కు , సంబంధిత అధికారులకు స్థానిక ఎమ్మెల్యేకు వినతి పత్రాలు సమర్పించిన ఎలాంటి చలనం లేదని అన్నారు. ఎందుకు కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించడంలేదని ప్రశ్నించారు. కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించే వరకు రిలే నిరాహార దీక్షలో కొనసాగుతాయని తెలిపారు. ఈ రిలే నిరాహార దీక్షలో అమ్మిరెడ్డిపల్లి, అప్పిరెడ్డిపల్లి, బండగొండ, తిరుమలాపూర్ ,తాండ, అభంగాపూర్, ఊట కుంట తండా ప్రజలు దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో కోటకొండ గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, సీఐటీయూ జిల్లా కన్వీనర్ బలరాం, కాశీనాథ్, బీ. యాదగిరి, అబంగాపూర్ ఉపసర్పంచ్ బల రాం, బండ గుండ సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, బిజెపి జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సత్య యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కె శ్రీనివాసులు, డిసిసి అధ్యక్షులు శ్రీహరి, మాజీ ఎంపీపీ శివారెడ్డి కోటకొండ వార్డు సభ్యులు మండల సాధన సభ్యులు , ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్డుల ప్రదానం



నర్వ : ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ భవనంలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా పాలమూరు యునివర్సిటీ ఉప కులపతి లక్ష్మీకాంత్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వివిధ విభాగాలలో సేవ చేసిన వారికి సేవ పురస్కారాలు అందజేశారు. పాలమూరు యునివర్సిటీ ఉప కులపతి లక్ష్మీకాంత్ చేతుల మీదుగా నారాయణపేట జిల్లా , మక్తల్ నియోజకవర్గం , నర్వ మండలం, రాయికోడ్‌కు చెందిన డాక్టర్ కందుకూరి అశోక్ కుమార్ గోల్డ్ మెడల్, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. నా చివరి శ్వాస వరకు రెడ్ క్రాస్ ద్వారా సమాజ సేవ చేస్తానని అన్నారు. అశోక్‌కుమార్ గోల్డ్‌మెడల్, ప్రశంసా పత్రాలను అందుకోవడం పట్ల రాయి కోడ్ గ్రామస్తులు, వివిధ.పార్టీల నాయకులు, యువకులు తదితరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ , ట్రెజరర్ జగపతి రావు, జూనియర్ రెడ్ క్రాస్ కో ఆర్డినేటర్ అశ్విని చంద్రశేఖర్, బల్ లింగయ్య రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లస్థలాలకు పట్టాలివ్వాలి



ధన్వాడ : ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ హమాలీ, భవన నిర్మాణ కార్మికులు ఏఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పీ. వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం తాహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. హమాలీ, భవన నిర్మాణ కార్మికులకు జీవో నెంబర్ 59 ప్రకారంగా ఇండ్ల స్థలాలకు పట్టాలి ఇవ్వాలని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు భాను చందర్, బాలు , బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

పదికి పది సాధించిన గురుకుల విద్యార్థిని



గట్టు : మండలకేంద్రంలోని సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థికి బుధవారం వెలువడిన పదో తరగతి ఫలితాలలో బోయే మనిషా 10/10 పాయింట్లు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 76 మంది పరీక్ష రాయగా 100 రిజల్ట్ వచ్చినట్లు పేర్కొన్నారు.